Literacy for a Billion

Movie: Gokulam Lo Seetha
Year: 1997

Song: U Andi Pilla Allo Mallesha
Lyricist: Bhuvana Chandra

ఘల్లు ఘల్లుమని మువ్వసవ్వడుల
ముద్దుబాలుడెవరే..
వెన్నకొల్లగొను కృష్ణపాదముల
ఆనవాలు కనరే

గోకులకృష్ణ గోపాలకృష్ణ
మాయలు చాలయ్య
మాకన్నులలో దీపాలు వెలిగే
పండుగ తేవయ్య
పదుగురి నిందలతో
పలుచన కాకయ్య
నిలవని అడుగులతో
పరుగులు చాలయ్య
జయ కృష్ణ కృష్ణ కృష్ణ
కృష్ణ కృష్ణ హరే
జయ కృష్ణ కృష్ణ కృష్ణ
కృష్ణ కృష్ణ హరే
గోకులకృష్ణ గోపాలకృష్ణ
మాయలు చాలయ్య
మాకన్నులలో దీపాలు వెలిగే
పండుగ తేవయ్య

ఏ నోట న్న నీ వార్తలేన
కొంటె చేష్టలేలరా కోనంగిల
ఆ..ఊరంత చేరి ఏమే ఎఅన్న
కల్లబొల్లి మాటలే నా రాధిక
చెలువల చీరలు దోచిన
చిన్నెలు చాలవ
ద్రౌపది మానము కాచిన
మంచిని చూడవ
తెలియని లీలలతో
తికమక చేయకయా

మనసుని చూడకనే
మాటలు సరకలా

జయ కృష్ణ కృష్ణ కృష్ణ
కృష్ణ కృష్ణ హరే
జయ కృష్ణ కృష్ణ కృష్ణ
కృష్ణ కృష్ణ హరే
గోకులకృష్ణ గోపాలకృష్ణ
మాయలు చాలయ్య
మాకన్నులలో దీపాలు వెలిగే
పండుగ తేవయ్య

ఆవుల్ని కాచినా ఆటల్లో తేలినా
అంతతోనే ఆగెన ఆ బాలుడు
ఆ..అవతారమూర్తిగా తన మహిమ
సాటెగ లోకాల పాలుడు గోపాలుడు
తియ్యని మత్తున ఉంచిన
మురళీలోలుడు
మాయని దూరం చేసిన
గీతాచార్యుడు
కనుకనే అతని కథ తరములు
నిలిచె కదా
తలచిన వారి ఎద
తరగని మధురసుధ
జయ కృష్ణ కృష్ణ కృష్ణ
కృష్ణ కృష్ణ హరే
జయ కృష్ణ కృష్ణ కృష్ణ
కృష్ణ కృష్ణ హరే
గోకులకృష్ణ గోపాలకృష్ణ
ఆటలు చాలయ్య
అల్లరి కన్న ఓ నీలవర్ణ
లీలలు మానయ్య

Literacy for a Billion

అందెల సందడితో
గుండెలు మురిసెనురా
నవ్వుల రంగులతో

ముంగిలి మెరిసెనురా

జయ కృష్ణ కృష్ణ కృష్ణ
కృష్ణ కృష్ణ హరే
జయ కృష్ణ కృష్ణ కృష్ణ
కృష్ణ కృష్ణ హరే

Disclaimer: PlanetRead does not own these lyrics and is not using them for any commercial purpose. For over 20 years, PlanetRead has been subtitling Bollywood songs for mass literacy. These lyrics are being offered as part of PlanetRead's literacy development initiative.

PlanetRead is a tax-exempt, not-for-profit: 501(c) (3) in the United States and 80(G) in India.